
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com

కామారెడ్డి
జిల్లా వార్తలు
5
శనివారం 25 అక్టోబరు 2025

30 నుంచి పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

కామారెడ్డి టౌన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మార్చి 2026లో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు ఈనెల 30 నుంచి చెల్లించాలని డీఈవో రాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చేనెల 13 వరకు రూ.125 చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. గడువు ముగిసాక వచ్చేనెల 15 నుంచి 29 వరకు అపరాధ రుసుము రూ.50తో, డిసెంబరు 2 నుంచి 11 వరకు అపరాధ రుసుము రూ.200లతో ఆఖరి అవకాశంగా డిసెంబరు 15 నుంచి 29 వరకు రూ.500ల అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు.

అకాల వర్షం

తడిసిన ధాన్యం

రాజంపేట, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): అకాల వర్షం వల్ల రైతులకు మరోమారు తిప్పలు తప్పడం లేదు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నా కొనుగోలు చేయడంలో అలసత్వంతో రైతులు గత పది రోజులుగా ఆరబెట్టిన వరి ధాన్యం శుక్రవారం కురిసిన వర్షానికి తడిసిపోయింది. రాజంపేట మండలంలోని గుండారం గ్రామంలో రైతులు వరిని కోసి ధాన్యాన్ని కల్లాల్లో, రోడ్లపై, కొనుగోలు కేంద్రాల్లో ఆరా బోశారు. ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. అదే విధంగా రోడ్లపై ఆరా బోయడంతో వరద తాకిడికి ధాన్యం కొట్టుకుపోయింది. ధాన్యాన్ని వరద నుంచి కాపాడుకునేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. సకాలంలో వరి ధాన్యం కొనుగోలు చేస్తే కొద్దిపాటికైనా నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. కొన్ని రోజుల క్రితం భారీ వర్షాలకు వరదల్లో పంట కొట్టుకుపోవడంతో పాటు మిగిలిన పంట అయిన చేతికి వస్తాదేమో అని ఆశగా ఉన్న తమకు ఈ వర్షం ద్వారా నిరాశ ఎదురవుతుందని అన్నారు. నష్టపోయిన పంటకి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్లు ఇవ్వడం తప్ప కాంట పెట్టకుండా కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ఆరబోసిన వరి కుప్పలను కాపాడుకునేందుకు టార్పాలిన్‌లు కిరాయికి తీసుకొచ్చి నష్టపోతున్నామని అధిక వర్షానికి వరద రూపంలో ధాన్యం కొట్టుకుపోతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయాలని లేదంటే మళ్లీ వర్షాలు పడితే పూర్తిగా నష్టపోతామని కోరుతున్నారు.


గుండారంలో కొట్టుకుపోయిన వరి ధాన్యం

అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

బాన్సువాడ రూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని కొత్తబాద్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో జంతుశాస్త్ర విభాగంలో పీజీ అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కమల్ కిషోర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ ఎంఎస్సీ జంతుశాస్త్రం బీఈడీ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 28న డెమో తరగతులకు హాజరు కావాలన్నారు. ఇందులో ఎంపికైనా అధ్యాపకుడు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు విద్యార్థులకు బోధన చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సీపీవోగా రఘునందన్ బాధ్యతల స్వీకరణ

కామారెడ్డి టౌన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): జిల్లా నూతన సీపీవోగా రఘునందన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి నుంచి స్పాటిపై ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై కామారెడ్డికి బదిలీ అయ్యారు.

పవర్ కోసమే పార్టీని వీడిన పోచారం

- పార్టీలు మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని స్థితి
- రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానం
- రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతాం
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

7



- సర్వేయర్‌లు వస్తున్నారు
- ఇకపై భూ కొలతల సమస్య తీరినట్లే
- జిల్లాకు 83 మంది లైసెన్స్ సర్వేయర్లు
- ఇటీవల ప్రభుత్వం ధ్రువపత్రాల అందజేత
- త్వరలో మండలాలకు కేటాయింపు

ఇక భూముల కొలత పక్కా

భూమి కొలతల్లో జరిగే జాప్యానికి త్వరలోనే చెక్ పడనుంది. భూ తగాదాలు ఇతర సందర్భాల్లో భూమిని కొలిచేందుకు పట్టాదారులు నెలల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేది. భూ కొలతలకు సంబంధించి దరఖాస్తులు వందల్లో రావడం సర్వేయర్లు అరకొరగా ఉండడంతో దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉండడంతో ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా లైసెన్స్ సర్వేయర్ల విధానానికి శ్రీకారం చుట్టింది. ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను స్వీకరించి శిక్షణ, రాతపరీక్ష ఆధారంగా లైసెన్స్ సర్వేయర్లను అధికారులు ఎంపిక చేశారు. జిల్లా వ్యాప్తంగా 25 మండలాల పరిధిలో లైసెన్స్ సర్వేయర్ల కోసం 134 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారులకు రెండు నెలల పాటు జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు శిక్షణ ఇచ్చి రాతపరీక్ష నిర్వహించారు. రాత పరీక్షల్లో 83 మంది అర్హత సాధించారు.

కామారెడ్డి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 25 మండలాలు ఉన్నాయి. ఒక్కో మండలానికి ఇద్దరు సర్వే యర్లు ఉండాల్సి ఉంది. కానీ ప్రస్తుతం జిల్లాలో పట్టుమ ని పది మంది కూడా ప్రభుత్వ సర్వేయర్లు లేరు. వీరు వివాదంలో ఉన్న భూములను సర్వే చేసి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జిల్లాలో భూ వివాదాలు పెరగడంతో మండలానికి ఒక్కో సర్వేయర్ కూడా లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ శాఖలకు సంబంధించి భూముల హద్దులు, గుర్తింపులోను నెలల తరబడి సమయం పడుతోంది. రైతుల భూ సర్వేలు ఆలస్యమై అవస్థలు పడుతున్నారు. పట్టాదారులు దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉండి అధికారులపైన ఒత్తిడి పెరుగుతోంది.

అందుబాటులోకి 83 మంది సర్వేయర్లు

ఇటీవల లైసెన్స్ సర్వేయర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. జిల్లాలోని 25 మండలాల పరిధి లో 474 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఒక్కో రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పాలన అధికారి, ఒక లైసెన్స్ సర్వేయర్‌ను నియమించాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. ఇందులో భాగంగా ఒక్కో రెవెన్యూ గ్రామాన్ని ఒక్కో క్లస్టర్‌గా పరిగణించారు. దీని వల్ల రెవెన్యూ సమస్యలు ఆ క్లస్టర్ పరిధిలోనే పరిష్కారం కావాలని ప్రభుత్వం ఆలోచన. ఇందులో భాగంగానే గ్రామపాలన అధికారుల నియామకాన్ని ఇటీవల చేపట్టింది. అదే క్రమంలో జిల్లాలో ప్రస్తుతం అర్హత పొందిన 83 మంది లైసెన్స్ సర్వేయర్‌లను నియమించనుంది. అయితే మండలానికి నాలుగు నుంచి ఐదుగురు చొప్పున లైసెన్స్ సర్వేయర్లను కేటాయించనున్నట్లు (మిగతా 8లో..)


ఎల్లారెడ్డిలో ఏటీసీ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డిని టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతా..

- ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

ఎల్లారెడ్డి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిని టెక్నాలజీ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలో ఐటిఐని ఆధునిక సాంకేతికతతో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) పరిశీలించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అధ్యాపకులతో మాట్లాడి శిక్షణ సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు. అదేవిధంగా లింగంపేట్ మండలంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల కూడా మంజూరైందన్నారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని దాంతో ఎంతో మంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. దీంతో ఉద్యోగ అవకాశాలు కూడా చాలా ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని గత పాలకులు పట్టించుకోలేదని వెనుకబడ్డ ఎల్లారెడ్డిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నామని, మున్సిపాలిటీ సుందరీకరణకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, బస్టాండ్, మినీ ట్యాంక్ బండ్, అర్బన్ పార్క్, సీసీ రోడ్లు అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, నాయకులు విద్యాసాగర్, నరేష్ గౌడ్, కళాశాల సిబ్బంది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుల కోసం కపాస్ కిసాన్ యాప్

- మొబైల్ ఫోన్‌లోనే పంట విక్రయం
- స్లాట్ బుకింగ్స్
- కపాస్ కిసాన్ యాప్‌ను అమల్లోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం

7



కామారెడ్డిలో పోలియో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రపంచ పోలియో నివారణ ర్యాలీ

కామారెడ్డి టౌన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): రోటరీక్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పోలియో నివారణ దినం సందర్భంగా కామారెడ్డిలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలో వీఆర్‌కే విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పోలియో వ్యాధి నిర్మూలించడంలో రోటరీ పాత్ర ఎంతో ఉందని 2014లో భారత దేశం పోలియో రహితదేశంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ పోలియో గురించి అవగాహన పెంచుకుని చిన్నపిల్లలని సంరక్షించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు రంజిత్‌సింగ్, శంకర్, రమణ, సత్యం, రాజనర్సింహారెడ్డి, సుధాకర్, కాశీనాథం, నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిలకడగా నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి మట్టం

నిజాంసాగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యంతో కళకళలాడుతోంది. ఎగువ నుంచి అతి స్వల్పంగా వరద వస్తుండడంతో వీఆర్ నెంబర్ 5లోని గేటు ఎత్తి మంజీరా నదిలోకి శుక్రవారం నీటిని విడుదల చేస్తూనే ఉన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి ఎగువ మంజీరా ద్వారా 4 వేల 48 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. అధికారులు పూర్తిస్థాయి నీటి సామర్థ్యాన్ని నిల్వ చేస్తూ వచ్చే నీటిని నేరుగా మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు.



పండుగ వేళ వాహన కొనుగోళ్ల జోరు

- జిల్లాలో పెరిగిన వాహనాల కొనుగోళ్లు
- జీఎస్టీ తగ్గడంతో షోరూంలకు వాహనదారుల తాకిడి
- ఆర్‌టీఏకు రూ. కోట్లలో లాభం
- మూడు నెలల్లో 1731 ద్వి చక్ర వాహనాలు
- 247కుపైగా కార్ల రిజిస్ట్రేషన్‌లు
- ఇక లెక్కల్లో లేని షోరూంలో అన్‌లోడ్ అయిన వాహనాలు

కామారెడ్డి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో కామారెడ్డి జిల్లాలో కొత్త వాహనాల కొనుగోళ్లు జోరుగా సాగాయి. బైక్, కార్ల షోరూమ్‌ల ముందు కస్టమర్ల రద్దీ పెరిగిపోయింది. కుటుంబాలతో రావడంతో షోరూమ్‌లలో హడావిడి పెరిగింది. ప్రతీ రోజు పది పదిహేను వాహనాల డెలివరీలు సాధారణం అయిపోయాయి. ఈ అమౌంట్ అంతా ఆర్టీఏ శాఖకు రెవెన్యూగా మారింది. మధ్య తరగతి కూడా ఈఎంఐ ఆఫర్లతో ముందుకు సాగింది. పట్టణాలతో పాటు గ్రామాలకు కూడా ఈ వాహనాల జోరు విస్తరించింది. పండుగలు వస్తే ఆర్థిక వ్యవహారాల్లో ఉత్సాహం పెరుగుతుందనే దీనితో మరొకసారి స్పష్టమైంది. జిల్లాలో ప్రతిరోజూ సుమారు 600ల కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో 2.45 లక్షల వాహనాలు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో మొత్తం వివిధ రకాల వాహనాలు 2,45,033 ఉన్నట్లు రవాణాశాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటికే లక్షకు పైగా వాహనాలు ఆన్‌రోడ్‌లో ఉన్నట్లు అధికారిక గణాంకాల్లో ఉంది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుంటే ఈ సంఖ్య మరింత పెరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఇటీవల ఒక నెలలో రిజిస్ట్రేషన్‌లు సాధారణ రోజులతో పోలిస్తే 15 నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు ఆర్టీఏ సిబ్బంది అభిప్రాయం. ఆన్‌లైన్ స్లాట్లు టోకెన్లు ముందుగానే నిండిపోవడం దీనికి నిదర్శనం. కేవలం కామారెడ్డి కాకుండా బాన్సువాడ ఆర్టీఏ కార్యాలయాలు కూడా అలాగే బిజీ అయ్యాయి. దీంతో జిల్లాలో పండుగల వల్ల ఆర్థికవృద్ధికి ఆర్టీఏ శాఖ ఓ పటిష్ఠ సంకేతం ఇచ్చింది.

ఫ్యాన్సీ నెంబర్లకు ఫుల్ డిమాండ్

ఫ్యాన్సీ నెంబర్ల కోసం వాహన యజమానులు పోటీ పడ్డారు. వేలాల్లో బిడ్‌లు లక్షలు చేరడంతో ఆర్టీఏకు అదనపు ఆదాయం లభించింది. ప్రత్యేక నెంబర్లు తమ స్టేటస్‌ను చూపిస్తాయని చాలామంది భావిస్తున్నారు. న్యూమరాలజీ నమ్మకాలు కూడా ఈ క్రేజ్‌కు మరో కారణం. ప్రజలు ఆన్‌లైన్ ద్వారా వేలాల్లో పాల్గొని నెంబర్లు ఫిక్స్ చేసుకుంటున్నారు. కొన్ని నెంబర్లకే డజన్ల సంఖ్యలో బిడ్‌లు రావడం గమనార్హం. దీంతో (మిగతా 8లో..)


బోనాలను సమర్పిస్తున్న భక్తులు

ఘనంగా బారడి పోచమ్మ పండుగ

బిచ్కుంద, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బారడి పోచమ్మ పండుగను భక్తి శ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం కార్తికమాసం మొదటి శుక్రవారం ఈ పండుగ నిర్వహిస్తారు. ప్రతీ ఇంటి నుంచి తీపి పదార్థాలతో వంటకాలు, నైవేద్యం, బోనాలతో అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో జాతర అంగరంగవైభవంగా సాగింది.

మద్యం దరఖాస్తులతో రూ.45.06 కోట్ల ఆదాయం

- తగ్గిన దరఖాస్తులు.. పెరిగిన ఆదాయం
- ఫీజు రూ.3 లక్షలు కావడంతోనే దరఖాస్తులపై ఎఫెక్ట్
- జిల్లాలో 49 మద్యం దుకాణాలకు 1502 దరఖాస్తులు
- అత్యధికంగా తాడ్వాయి వైన్స్‌కు 59
- ఈనెల 27న లక్కీడ్రా

కామారెడ్డి టౌన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ ప్రకారం మద్యం దుకాణాలకు టెండర్లు వేసిన విషయం తెలిసిందే. వైన్స్ టెండర్లకు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. జిల్లాలో వైన్స్‌లకు దరఖాస్తులతోనే ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా మద్యం దుకాణాలకు వచ్చిన దరఖాస్తులతోనే ఈసారి రూ.45.06 కోట్ల ఆదాయం వచ్చింది. వైన్స్‌ల టెండర్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈసారి నాన్ రిఫండబుల్ కింద రూ.3లక్షలకు పెంచింది. దీంతో దరఖాస్తు ఫీజు పెరగడంతో వైన్స్‌లకు దరఖాస్తుల సంఖ్య తగ్గింది. కానీ ఆదాయం మాత్రం పెరగడం విశేషం. జిల్లా వ్యాప్తంగా 49 వైన్స్‌లకు గాను 1502 దరఖాస్తులు వచ్చినటు శుక్రవారం ఎక్సైజ్‌శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నెల 27న లక్కీడ్రా తీయనున్నారు.

గతంతో పోలిస్తే తగ్గిన దరఖాస్తులు

గతంతో పోలిస్తే ఈసారి వైన్స్‌లకు దరఖాస్తుల సంఖ్య తగ్గింది. దరఖాస్తుల ఫీజు రూ.3లక్షలు పెంచడం ఒక కారణం కాగా బంద్‌లు, సెలవులు రావడంతో మరో కారణం. అయితే దరఖాస్తులు తక్కువ రావడంతో ప్రభుత్వం మరో 5 రోజుల పాటు గడువు పొడిగించింది. అయినప్పటికీ దరఖాస్తుల సంఖ్య పెరగలేదు. జిల్లాలోని 49 వైన్స్‌లకు 1502 దరఖాస్తులు వచ్చాయి. 2023-25లో 2024 దరఖాస్తులు వచ్చాయి. అంటే 522 దరఖాస్తులు ఈసారి తగ్గాయి. గతంలో రూ.44.8 కోట్ల ఆదాయం సమకూరగా ఈ సారి రూ.45.06 కోట్లు వచ్చింది. దరఖాస్తు రుసుము రూ.3లక్షలు పెంచడంతో ఆదాయం పెరిగింది.

వివరాలు ఇలా..

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో మొత్తం 5 సర్కిల్ కార్యాలయాలు ఉన్నాయి. ఈ సర్కిల్ కార్యాలయాల పరిధిలో 49 వైన్స్‌లు ఉన్నాయి. ఇందుకుగాను మొత్తం 1502 దరఖాస్తులు వచ్చాయి. కామారెడ్డి సర్కిల్ పరిధిలో 467 దరఖాస్తులు రాగా, దోమకొండ పరిధిలో 317, ఎల్లారెడ్డిలో 236, బాన్సువాడలో 249, బిచ్కుందలో 233 (మిగతా 8లో..)

బిచ్కుంద నుంచి మన్మథస్వామి పాదయాత్ర


పాదయాత్ర ప్రారంభిస్తున్న స్వామిజీ

బిచ్కుంద, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బిచ్కుంద సద్గురు బండాయప్ప స్వామి మఠ సంస్థాన్ నుంచి సద్గురు సోమలింగ శివాచార్య మహా స్వామీజీ ఆధ్వర్యంలో మన్మథస్వామి పాదయాత్ర బయల్దేరి వెళ్లారు. శుక్రవారం మన్మథస్వామి పాదయాత్ర సందర్భంగా మఠాధిపతి అన్నపూర్ణ కాశీ విశ్వనాథ్ శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మన్మథ స్వామి పాదయాత్ర దిండి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ 13 రోజుల పాటు పాదయాత్ర కొనసాగిస్తూ కార్తీక మాసం పున్నమి రోజు నాటికి మహారాష్ట్రలోని బీడ్ జిల్లా కపిల్దార్ దేవాలయానికి చేరుకొని స్వామి వారి దర్శించుకోవడం జరుగుతుందన్నారు. పాదయాత్ర భక్తులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం, భోజన వసతి ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆరోగ్య సమస్యలు ఎదురైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపడుతున్నట్లు వివరించారు. పాదయాత్ర దిండిలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, పీసీసీ డెలిగేట్ సభ్యులు విఠల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు నాగనాథ్, భారతి రాజు, వెంకట్రాంరెడ్డి, గంగాధర్, నాగనాథ్ పటేల్, దిగంబర్, బందు పటేల్, నౌష నాయక్, రాజు పటేల్ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

మహిళ దారుణ హత్య

నవీపేట,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగేపూర్ సమీపంలో గురువారం రాత్రి మహిళ దారుణ హత్యకు గురైంది. ఎస్ఐ తిరుపతి కథనం ప్రకారం.. మద్దెపల్లికి చెందిన శ్యామల లక్ష్మి(45) మృతదేహం శుక్రవారం ఉదయం నాగేపూర్ సమీపంలో లభ్యమైంది. లక్ష్మి నిర్మల్ జిల్లా భైంసాలో ఉంటున్న తన భర్త సాయిలుకు 10 ఏళ్లుగా దూరంగా ఉంటోంది. ఆమెకు సంధ్య అనే కూతురు ఉండగా ఆమెకు రెండేళ్ల కిందట వివాహమైంది. లక్ష్మి సోదరి పోసాని సైతం తన భర్త నుంచి దూరంగా ఉండటంతో ఇద్దరు అక్కచెల్లెళ్లు మద్దెపల్లిలో ఒకే ఇంట్లో ఉంటున్నారు. 3 రోజుల క్రితం లక్ష్మి నవీపేటలోని లింగమయ్య గుట్ట కాలనీలో ఉంటున్న తన స్నేహితురాలు లింగవ్వ ఇంటికి వెళ్లి గురువారం స్వగ్రామానికి వెళ్తున్నట్లు చెప్పి బయలుదేరింది. పెట్రోల్‌తో సగం వరకు కాల్చబడి ఉన్న లక్ష్మి మృతదేహం శుక్రవారం నాగేపూర్ శివారులో లభ్యం కావడంతో ఘటనాస్థలాన్ని క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్ సభ్యులు పరిశీలించి పలు ఆధారాలను సేకరించారు. లక్ష్మిపై హత్యాచారం చేసి.. ఆమెపై పెట్రోల్ పోసి చంపివేశారా లేదా మరే విధంగానైనా చంపి పెట్రోల్‌తో కాల్చి వేశారా అనే విషయం పోస్టుమార్టంలో తేలుతుందని ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలాన్ని నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీఐ, ఎస్ఐ పేర్కొన్నారు.

నీటి కుంటలో పడి వ్యక్తి మృతి

బోధన్,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని సంగెం గ్రామానికి చెందిన కాంబ్లే జ్ఞానేశ్వర్(22) ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్‌రెడ్డి తెలిపారు. మృతుడి తల్లి సుశీలబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతుడు కొంతకాలం నుంచి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడని గురువారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో తవ్వినకుంటలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు తల్లి సుశీలబాయి ఫిర్యాదులో పేర్కొందన్నారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామన్నారు.

మొరం టిప్పర్ల పట్టివేత

జక్రాన్‌పల్లి , అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు మొరం టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై ఎండి మాలిక్ రహ్మాన్ తెలిపారు. జక్రాన్‌పల్లిలోని వైఎస్‌ఆర్ కాలనీ నుంచి అర్మూర్ వైపు అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

శిక్షణ సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్ నగర్, అక్టోబర్24,(ఆంధ్రజ్యోతి): విద్యావంతులు నిరుద్యోగులైన మైనార్టీ యువకుల శిక్షణ ఇవ్వడానికి శిక్షణ సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమాధికారి కృష్ణవేణి ప్రకటనలో తెలిపారు. మైనార్టీ యువకులైన ముస్లిం, బౌద్ధ, పార్శి, సిక్కు జైనులకు చెందిన ప్రొఫెషనల్ ఐటీ రంగాలలో స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందజేస్తున్నట్లు తెలిపారు. వీరికి శిక్షణ ఇవ్వడానికి శిక్షణ సంస్థల నుంచి ప్రతిపాదనలు నిజామాబాద్‌లోని జిల్లా అల్ప సంఖ్యాక కార్యాలయం సమర్పించాలన్నారు. సంస్థల రిజిస్ట్రేషన్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని, గత మూడేళ్ల ఐటీ రిటర్నులు ఆడిట్ నివేదికలు సమర్పించాలన్నారు. గతేడాదిలో ఉపాధి కల్పించిన రికార్డులు బ్యాంకుస్టేట్మెంట్లు అటాచ్ చేయాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఏర్గట్ల, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాజారం సహదేవ్‌ను, తడపాకల్‌కు చెందిన బడిగిరి శ్రీనివాస్‌లను శుక్రవారం కాంగ్రెస్ బాల్కొండ ఇన్‌చార్జి సునీల్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు సోమ దేవారెడ్డి, వేణుగోపాల్ యాదవ్, జింక అనిల్, మెరుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కోతకు గురైన వేల్పూర్-రామన్నపేట్ రోడ్డు



కూలిన కల్వర్టుపై నామమాత్రంగా మట్టి పోసిన దృశ్యం



వంతెనను ఆనుకొని భారీ గొయ్యి

ప్రమాదకర మార్గం.. దినదిన గండం

వేల్పూర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ నుంచి రామన్నపేట్‌కు వెళ్లే రహదారి రెండున్నర నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతింది. రామన్నపేట్ సమీపంలోని కప్పల వాగు వంతెన చివర పిల్లర్ వద్ద రోడ్డు కోతకు గురై భారీ గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. మండల కేంద్రానికి వివిధ పనుల కోసం నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రహదారి కోతకు గురై నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అరకొరగా మట్టి పోసి చేతులు దులుపేసుకున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డుపై ద్విచక్రవాహనాలు మాత్రమే భయంతో జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. వంతెన నుంచి సుమారు వంద గజాల వరకు బీటీ రోడ్డుకు ఓవైపు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అధికారులు మాత్రం అక్కడక్కడ కొంత మట్టిపోసి వదిలేశారు. కోతకు గురైన రోడ్డున దాటేంత వరకు వాహనదారులు ఏ మాత్రం ఆదమర్చినా ప్రమాదాల బారిన పడతారు.

భారీ వాహనాల రాకపోకలు బంద్..

వేల్పూర్ మండల కేంద్రానికి వచ్చేందుకు ఆర్టీసీ బస్సులు, కార్లు, ఆటోల రాకపోకలు బంద్ కావడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఆ వాహనాలపై వచ్చే ప్రజలు భీమ్‌గల్, మోర్తాడ్, మోతె గ్రామాల నుంచి తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొంది. వేల్పూర్‌కు ప్రైవేట్ వాహనాల్లో రావడంతో సమయం ఎక్కువ పట్టడంతో పాటు డబ్బులు కూడా అధికంగా ఖర్చవుతున్నాయని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కోతకు గురైన రోడ్డుకు పూర్తి స్థాయిలో నాణ్యతతో మరమ్మతులు చేపట్టాలని, అన్ని రకాల వాహనాలు నడిచేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

రోడ్డు మరమ్మతులు చేపట్టకుంటే నిరాహారదీక్ష

జక్రాన్‌పల్లి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లిలో వైఎస్‌ఆర్ కాలనీ నుంచి ఆదర్శ, కేజీబీవీకి వెళ్లే బీటీ రోడ్డు అధ్వానంగా మారిందని, వారంలోపు మరమ్మతులు చేపట్టకపోతే నిరాహార దీక్ష చేస్తామని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం గుంతలమయంగా మారిన రోడ్డును వారు పరిశీలించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు ఈ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకాలు వేశారే తప్ప.. పనులు మాత్రం చేపట్టడం లేదని విమర్శించారు. రోడ్డును బాగుచేయించాలని కాలనీవాసులు ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు కలిసి వినతిపత్రం ఇచ్చినా స్పందన కరువైందన్నారు. అలాగే జక్రాన్‌పల్లిలో నిరుపయోగంగా ఉన్న మినీ స్టేడియాన్ని వినియోగంలోకి తేవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, నాయకులు జగదీష్, తిరుపతిరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు విజయ డెయిరీ పాలను వాడాలి

- స్వచ్ఛమైన పాలతో ఆరోగ్యం
- కానిస్టేబుల్ హత్య బాధాకరం
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): ప్రజలు ప్రస్తుతం తాగుతున్న పాలు అంత కల్తీనేనని, అందుకే ప్రభుత్వం విజయ డెయిరీ ద్వారా స్వచమైన పాలను అందిస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రాజీవ్‌నగర్ తండా గ్రామంలో గోశాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రజలు విజయ డెయిరీ పాలను వాడాలని సూచించారు. కల్తీ పాల వల్ల ఆరోగ్యాలు పాడవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందన్నారు. ప్రజలకు విజయ డైరీ ద్వారానే స్వచ్ఛమైన పాలు అందుతాయన్నారు. గోవుల సంరక్షణ కోసం 4ఎకరాల భూమిని కేటాయిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన కానిస్టేబుల్ ప్రమోద్ హత్య చాలా బాధకరమని, పోలీసు వ్యవస్థకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్య ఘటనలో పట్టుకునే ప్రయత్నం చేసిన వ్యక్తిని సైతం గాయాలు చేయడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో గోశాల సేవా సంస్థ అధ్యక్షుడు సురేష్ ఇనాని, ప్రవీణ్ మహరాజ్, గోశాల సేవా సమితి నాయకులు వినోద్ పట్వారీ, రాజు, గ్రామస్థులు, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నవీపేటలో మాట్లాడుతున్న జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి

కవిత 'జనం బాట' విజయవంతం చేయాలి

నవీపేట,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిజామాబాద్ జిల్లాలో ప్రారంభించనున్న 'జనం బాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 13వరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు 2రోజుల చొప్పున పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఎమ్మెల్సీ కవిత తన సొంత జిల్లాలోని యంచలో మధ్యాహ్నం 4గంటలకు మండలంలోని 9 గోదావరి ముంపు గ్రామాలకు చెందిన రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటారన్నారు. పర్యటనలో భాగంగా విద్యావంతులు, మేధావులు, అడ్వకేట్‌లు, రైతులు, యువకులు, మహిళలను కవిత కలుస్తారని వివరించారు. ఇటీవల గోదావరి వరదలతో మండలంలో 4వేల ఎకరాలలో పంటనష్టం జరిగితే అధికారులు కేవలం 2వేల ఎకరాలే అని రిపోర్ట్ తయారు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు, ప్రవీణ్ కుమార్, సంజీవ్, కృష్ణమోహన్‌రావు, జనార్దన్, నరహరి, సాయికుమార్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బడికి దాత అందజేసిన డెస్క్ బెంచీలు

మచ్చర్ల పాఠశాలకు బెంచీల వితరణ

ఆలూర్, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని మచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి 20 డ్యూయల్ డెస్క్ బెంచీలను శుక్రవారం వితరణ చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలను సమకూర్చిన దాత దయానంద్‌రెడ్డికి గ్రామస్థులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, గ్రామ ప్రత్యేకాధికారి నితిష్, జీపీ కార్యదర్శి నసీర్, గ్రామస్థులు ప్రసాద్‌గౌడ్,మల్లేష్,నర్సయ్య పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): కలిగోట్ జడ్పీహెచ్ఎస్‌కు శుక్రవారం 2012 -13 బ్యాచ్ పదో తరగతి పూర్వవిద్యార్థులు, లావణ్య జ్ఞాపకార్థం బడికి జిరాక్స్, ఇతర సామగ్రిని అందజేశారు. హెచ్ఎం పురుషోత్తమచారి పూర్వ విద్యార్థులైన నవీన్, మోహిత్, టీమ్, కవిత, సాయిసుధ, తస్లీమ్, షఫీ, రఫీక్, ప్రవీన్, రంజిత్, జలందర్, మినిష్, సంతు, సాహిల్, ఆఫియాలను అభినందించారు.

పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు

వేల్పూర్,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు పేదల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తాయని కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నందిపేట భూపాల్‌కు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సారెడ్డితో కలిసి హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల విషయంలో రాజీపడకుండా ఎప్పటికప్పుడు ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాలో వేస్తున్నామన్నారు. వేల్పూర్‌లో అర్హత ఉండి ఇళ్లు కట్టుకోవాలని అనుకుంటే ప్రతీ పేదవాడికి ఇళ్లను తప్పకుండా మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్, రాజేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు హరికిషన్, టౌన్ యూత్ అధ్యక్షుడు సతీష్, పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న సునీల్‌కుమార్

మునిసిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బోధన్,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని టీయూసీఐ ఆధ్వర్యంలో పట్టణ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. మునిసిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ చేయాలని నాయకుడు మల్లేష్ పేర్కొన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర నాయకులు మక్కయ్య, మునిసిపల్ కార్మిక నాయకులు పర్వయ్య, గంగారాం, గంగామణి, రాజు, భూమయ్య, శివకుమార్, శంకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో వేగం పెంచాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజాశ్రీనివాస్

కమ్మర్‌పల్లి, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెరగాలని, ఇందుకు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు పూర్తిబాధ్యతలు తీసుకోవాలని ఎంపీడీవో రాజా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని బషీరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను హౌజింగ్ ఏఈతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందరంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ లబ్ధిదారులు, ఇందిరమ్మకమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పనులు ఆగకుండా త్వరితగతిన పూర్తి కావాలని ఆదేశించారు. సమావేశంలో కార్యదర్శి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తో కలల సాకారం

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): పేదవాడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లిలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజల సంక్షేమానికి తూట్లు పొడిచారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ.. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. మండలకేంద్రంలోనే కాక గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తీసుకు రావాలని పల్లె దవాఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పల్లె దవాఖానాలతో గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు పామాయిల్ పంటలను పండించినట్లయితే లాభాలు పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. బీఆర్‌ఎస్ హయంలో మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తహసీల్దార్ దత్తాత్రి, ఎంపీడీఓ శంకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, నాయకులు హన్మంత్‌రెడ్డి, సంజయ్ తదితరులున్నారు.



సికింద్రాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ కిరణ్మయి



కోనాసమందర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

జక్రాన్‌పల్లి, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని సికింద్రాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ కిరణ్మయి శుక్రవారం ప్రారంభించారు. రైతులు ప్రైవేట్ దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి దేవిక, గ్రామ ప్రత్యేకాధికారి సురేందర్ వర్మ, ఆర్ఐ ప్రవీణ్, ఏపీఎం గంగాధర్, మహిళా సంఘాల సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకుడు అప్పాల అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

వేల్పూర్,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ ఏపీఎం మాణిక్యంతో కలిసి ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దామోదర్ గౌడ్, మండల సమైక్య అధ్యక్షురాలు సరోజిని, సీసీలు మురళి, రాధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ సమాఖ్య సభ్యులు తదితరులున్నారు.

దళారుల బారినపడి మోసపోవద్దు

కమ్మర్‌పల్లి, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి) రైతులు దళారును నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తచెరవుతాండా, కోనాపూర్, ఇనాయత్‌నగర్, కోనాసమందర్, బషీరాబాద్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ జి.ప్రసాద్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాసంఘాల అభివృద్ధికి కట్టుబడి ఉందని వారికి ఆదాయమార్గాలుగా పెద్దమొత్తంలో కొనుగోలు కేంద్రాలను మంజూరుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, ఏపీఎం కిరణ్‌కుమార్, ఆర్ఐ శరత్ కుమార్, ఏఈవో స్వామి, సీసీలు అడెల్లి, పీర్యనాయక్, భాగ్యలక్ష్మీ, కాంగ్రెస్ నేతలు చిన్నోల్ల రెడ్డి, అంజమ్మ, అనీల్, భూమేష్ పాల్గొన్నారు.



ప్రయోగశాల పరికరాలతో ఎంఈవో రాజేశ్వర్

కేజీబీవీకి సామగ్రి అందజేత

ముప్కాల్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు ప్రయోగశాల, పరికరాలు, కుర్చీలు, బెంచీలు పాఠశాలకు ఉపయోగపడే వస్తువులను ప్రముఖ పారిశ్రామికవేత దయానంద్‌రెడ్డి అందించినట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. విద్యార్థుల తరఫున పాఠశాల స్పెషల్ ఆఫీసర్ భవానీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గణేష్, పీడీ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

29న రక్తదాన శిబిరం

ముప్కాల్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎస్ఐ శైలేందర్ కోరారు. అన్నిదానాల్లో కెల్లా రక్తదానం మిన్న అని ఆయన పేర్కొన్నారు. బాల్కొండలోని యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని సూచించారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి



వరదలో మునిగిన పంటను పరిశీలిస్తున్న బీజేపీ నేతలు

నవీపేట,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో ఎస్సారెస్పీ పరివాహక గ్రామాలలో పలు చోట్ల పంటలు ఇప్పటికి నీట మునిగి ఉన్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు సరిన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నాళేశ్వర్‌లో మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ పరివాహక ప్రాంతంలోని పట్టా భూములలో వేలాది ఎకరాలలో పంటలు నీట మునిగిపోగా మిగిలిన పంటలను కాపాడుకోవడానికి వరద నీరు పంట పొలాల్లో ఉండడంతో రైతులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సారెస్పీ నీటిని వెంటనే దిగువకు విడుదల చేసి చేతికి వచ్చిన పంటను కాపాడాలని ఆయన అధికారులను కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

బోధన్,అక్టోబరు24(ఆంధ్రజ్యోతి):విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, బెస్ట్ అవెలెబుల్ స్కీం నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని ఏఐటీఎస్‌యూ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హాస్టల్ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, నాయకులు గోపాల్ సింగ్, యశ్వంత్, సూర్యపాల్ తదితరులున్నారు.

పారదర్శకంగా పనులు

ఆలూర్, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం గ్రామాల అభివృద్ధికి ఎంతో ముఖ్యమని పథకమని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు గుర్తించి, పారదర్శకంగా అమలు చేయాలని ఎంపీడీవో గంగాధర్ అన్నారు. శుక్రవారం ఆర్మూర్ మండలం మచ్చర్లలో ఉపాధిహామీ పథకంపై గ్రామ సభ నిర్వహించారు. రాబోయే సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ తయారీ, గ్రామంలో చేపట్టబోయే పనుల గుర్తింపు, ఆమోదంపై చర్చించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నితీష్, పంచాయతీ కార్యదర్శి నషీర్ తదితరులు పాల్గొన్నారు.



హసాకొత్తూరులో వలలో కొండచిలువ

వలకు చిక్కిన కొండచిలువ

కమ్మర్‌పల్లి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని హసాకొత్తూర్ గ్రామ శివారులోని పటేల్ కుంటలో చేపల వేట నిమిత్తం గ్రామానికి చెందిన జాలరి వేసిన వలకు భారీ కొండచిలువ చిక్కింది. భారీ చేపపడిందన్న సంబరంతో జాలరి వలను ఒడ్డుకు చేర్చగా అందులో చేపకు బదులు భారీ కొండచిలువ కనిపించిందని.. సుమారు 15 అడుగుల పొడవు, 30 కిలోల బరువు ఉంటుందని జాలరి తెలిపారు. కొండచిలువ చనిపోయి ఉండడంతో దాన్ని వల నుంచి వేరుచేసి పక్కనున్న పొదల్లో పడవేసినట్లు చెప్పారు. కాగా గత మూడు రోజుల క్రితం ఇదే కుంటలో మరో జాలరి వలకు ఇదే స్థాయిలో ఉన్న భారీ కొండచిలువ చిక్కిందని స్థానికులు తెలిపారు. తరచూ కొండచిలువలు రావడం పట్ల మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. అటవీ అధికారులు వాటిని గుర్తించి వేరే చోటుకి తరలించాలని కోరుతున్నారు.

రూరల్ ఎమ్మెల్యే అండతోనే మొరం దందా

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి



మొరం తవ్వకాలను పరిశీలిస్తున్న బీజేపీ జిల్లాధ్యక్షుడు దినేష్

మోపాల్, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్‌లో మొరం అక్రమ దందా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆరోపించారు శుక్ర వారం రూరల్ మండలంలోని మల్కాపూర్ సమీప ప్రాంతం లో జరుగుతున్న మొరం దందాను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు ప్రభుత్వం పేద ప్రజల కోసం భూములు కేటాయిస్తే ఆ భూముల్లో కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మనం తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు మల్కాపూర్ జానకంపేట ప్రాంతాలలో మొరం మాఫియా పంజా వేసిందన్నారు. మొరం దందా ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు ఫొటోలు, ప్రకటనలకే పరిమితమయ్యారని ఎద్దేవాచేశారు జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ మొరం తవ్వకాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు రామచందర్, శంకర్ రెడ్డి, ఆనంద్, శ్రీధర్, రాజన్న, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి

వేల్పూర్, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చలనడ్కుడలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం అధికారులు పరిశీలించారు. గ్రామంలో 56 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా అందులో 28 మంది లబ్ధిదారులు వివిధ కారణాలతో ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రాలేదని ఏపీఎం సాయిలు తెలిపారు. మిగితా 28 ఇళ్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి నవనీత పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి

భూమిని చూపించండి.. నిధులు మంజూరు చేయిస్తా

» ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



చీమన్‌పల్లిలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

సిరికొండ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మహాత్మ జ్యోతి బాపూలె బాలికల గురుకుల పాఠశాల ఎక్కడికి తరలించలేదు సౌకర్యాలు కలిగిన భవనంలోకి మాత్రమే మార్చినట్లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చెప్పారు. సిరికొండ మండలం చీమన్‌పల్లి సమీపాన గల గుడిపేట వద్ద రెండు కోట్లతో నిర్మించిన రోడ్డుకు ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చీమన్‌పల్లిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చీమన్ పల్లిలో గల బీసీ బాలికల పాఠశాలను ఎక్కడికి తరలించలేదు, విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు మంచి సౌకర్యాలు కలిగిన భవనంలోకి మార్చినట్లు ఆయన చెప్పారు. చీమన్‌పల్లిలో భూమిని చూపిస్తే నిధులు మంజూరు చేయించి మంచి భవనాన్ని నిర్మించుకుందామన్నారు. అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడం వల్ల ఆగిపోయిన రోడ్డుకు రెండు కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. కలెక్టర్, డీఎఫ్‌తో మాట్లాడినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈసారి రోడ్డు పనులు ఆగిపోవన్నారు. గిరిజన బాలుర పాఠశాల భవన నిర్మాణం పూర్తయినందున త్వరలో దానిని ప్రారంభిం చుకుందామన్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉందని, పాఠశాల భవనం మాత్రం కేవలం 250 విద్యార్థుల కోసం నిర్మాంచారని ఆయన చెప్పారు. మరో ఇరువై టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఆస్పత్రి భవన నిర్మాణానికి కేటాయించిన భూమి ఎస్సీ కార్పొరేషన్ పేరున ఉన్నందున దానిని ఆరోగ్య శాఖకు మార్పించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. టెండరు పనులు పూర్తి కాగానే భవన నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లతో పాటు అభివృద్ధి పనులకు రూ.ఐదు కోట్ల నిధులను మంజూరు చేయించానని వెల్లడించారు. నాలుగు గ్రామాల్లో ఎందరు నిర్మించుకుంటానంటే అందరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. పందిమడుగు, సిరికొండ, కొండూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు చెల్లెం గంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మాన్‌సింగ్, కాంగ్రెస్ నాయకులు ఎర్రన్న, రాజారెడ్డి, రాజేందర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరేష్, బాల్‌రాజ్ నాయక్, శివాజీనాయక్, సాయన్న, సంతోష్, మల్లేష్, రాజారెడ్డి, నందిలాల్, శ్రీనివాస్, అంబర్‌సింగ్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై సబ్సిడీ

పిట్లం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు సబ్సిడీ అంద జేయడం జరుగుతుందని సహకార సంఘం చైర్మన్ శపథంరెడ్డి అన్నారు. ఆయన శుక్రవా రం విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఆయిల్‌పామ్ సాగు చేసి లబ్ధిదారులకు ఎస్సీ, ఎస్టీ లకు వంద శాతం, బీసీల కు 80 శాతం, జనరల్ 80 శాతం సబ్సిడీ ఇవ్వ డం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు సహకార సంఘంలో ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వం మహిళలకు సముచిత న్యాయం కల్పిస్తోంది

» ఎస్డీఎఫ్ నిధులతో మహిళా భవన నిర్మాణం

» ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం



బాన్సువాడలో మహిళా మండలి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడ టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళలకు సముచిత న్యాయం కల్పిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో రూ.19 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మితమైన మహిళా మండలి భవనాన్ని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ మహిళా మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశాలు, సామూహిక కార్యక్రమాలకు భవనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ వస్తుందని, ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిచడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ ఎర్వల కృష్ణారెడ్డి, రవీందర్, ఖాలేక్ , దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

పవర్ కోసమే పార్టీని వీడిన పోచారం

» పార్టీలు మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని స్థితి

» రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది

» రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతాం

» బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



బాన్సువాడలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి

బాన్సువాడటౌన్ , అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుతం దోపిడీ దొంగల పాలన నడుస్తోందని, సీఎం, మంత్రులు ఎంత దోచుకుందామనే ఆలోచిస్తున్నారే తప్ప ప్రజల సంక్షేమం కోసం పాటు పడటం లేదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధ్వజమెత్తారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి పని చేసే సత్తా లేదని, కేవలం కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేలు ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పవర్ కోసమే పార్టీ మారారని , స్వార్థం కోసమే పార్టీలు మారుతూ వచ్చారని మండిపడ్డారు. బాన్సువాడలో పోచారం కుటుంబమే ఎదిగింది కానీ చుట్టూ ఉన్న నాయకులను పై స్థాయికి ఎదగనీయలేదన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక మొత్తం లెక్కలు తేలుస్తామన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి పూర్తిగా అధ్వాన్నంగా మారిందని, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా ఉన్న పోచారం రైతుల గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రైతులకు బోనస్ , రైతుబంధు అందడంలేదని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు సక్రమంగా లేక రైతులు విలవిలలాడిపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో ప్రజలు విసిగిపోయారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని బీఆర్ఎస్ పవర్ రుచి చూపిస్తామన్నారు. అంతేకాకుండా బాన్సువాడకు బై ఎలక్షన్ వస్తే కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కనివ్వమన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నార్ల రత్నకుమార్, జుబేర్ , మోచి గణేశ్ , బోడ రాంచందర్, సాయిలు, సాయిబాబా, కృష్ణ నాయకులు , కార్యకర్తలు తదితరులున్నారు.



ఆరోగ్య ఉపకేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆరోగ్య ఉపకేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అన్నాసాగర్, వెల్లుట్ల గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదనఃమోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి, స్థానికులకు వైద్య అందించడానికి పల్లె దవాఖానాలను ఏర్పాటు చేశామన్నారు. అన్నాసాగర్, వెల్లుట్ల గ్రామాల్లో వేర్వేరుగా నిర్మించి రెండు భవనాలకు ఒక్కోదానికి రూ.20లక్షలతో నిర్మిం చామన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని సూచించారు. స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సా యిబాబా, ఆయాగ్రామాల నాయకులు రామాగౌడ్, గురుప్రతాప్, గంగా రెడ్డి, సాయాగౌడ్, సాయిలు, అంజయ్య, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, మండ ల వైద్యాధికారి డాక్టర్ శరత్, వైద్యులు ఠాగూర్, గోవింద్, జనార్ధన్‌రెడ్డి, సయ్యద్ అజ్మత్, రాజేశ్వరీ, జ్యోతి, పద్మజ, జహీరాబేగం, ఇందిరా, ప్రమీలా, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు



మోగ గ్రామంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు

మద్నూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మద్నూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చురుకుగా కొన సాగుతుంది. డోంగ్లి మండలం మోగా గ్రామంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పరమేశ్ పటేల్ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణం కలను నిజం చేస్తుందని అన్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం 897 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని వాటిలో 487 ఇండ్ల నిర్మాణం ప్రోగ్రెస్‌లో ఉన్నట్లు ఎంపీడీవో రాణి వెల్లడించారు. 343 ఇండ్ల నిర్మాణం బేసిమెంట్ లేవల్ లో ఉన్నాయని, 140 ఇండ్ల రూఫ్ లెవల్లో ఉన్నట్లు వెల్లడించారు. 65 ఇండ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తయినట్లు తెలిపారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో నిర్మాణం పనులు చురుకుగా కొనసాగుతున్నాయని. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించు కుంటున్న వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ఫిట్స్ వచ్చిన వ్యక్తికి ట్రాఫిక్ సిబ్బంది సహాయం



ఫిట్స్ వచ్చిన వ్యక్తితో ఏఆర్ఎస్సై

సుభాష్ నగర్, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): ఫిట్స్ వచ్చి పడిపోయి వ్యక్తికి ట్రాఫిక్ ఏఆర్ ఎస్సై కోటేశ్వరరావు సహాయం చేశాడు. జిల్లా కేంద్రంలోని బోధన్ బస్టాండ్ ప్రాంతంలో అరటి పండ్ల బండి పెట్టుకొని అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తికి ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో ఏఆర్ఎస్ఐ కోటేశ్వరరావు స్పందించి అతనికి ప్రథమ చికిత్స చేశారు. వెంటనే స్పందించి ప్రథమ చికిత్స చేసిన ట్రాఫిక్ ఏఆర్ఎస్ఐను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.

పత్తి రైతుల కోసం ప్రత్యేక యాప్

» మొబైల్ ఫోన్‌లోనే పంట విక్రయం

» స్లాట్ బుకింగ్స్

» అమల్లోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం



పత్తి పంట

మద్నూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాల్లో పత్తి కొనుగోలులకు సంబంధించి రైతులకు చిక్కులు ఇక తొలగినట్లే. గంటలు, రోజుల కొద్ది వేచి ఉండే అవసరం లేకుండానే ఫోన్‌లో స్లాట్ బుకింగ్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఇందుకోసం కపాస్ కిసాన్ యాప్‌ను రూపొందించింది. గతంలో మీ సేవ కేంద్రాల్లో పత్తి రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని సీసీఐ కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చే వారు. ఈ సీజన్‌కు సంబంధించి త్వర లో పత్తి కొనుగోలు ప్రారంభించనున్న నేపథ్యంలో నేరుగా రైతులు యాప్ ద్వారానే దిగుబడిని కోరుకున్న రోజు సమయంలో విక్రయించే వెసులు బాటు కలుగనుంది. పత్తి కొనుగోళ్ల ప్రక్రియను సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్‌ను తీసుకు వచ్చింది. ఈ ఏడాది నుంచి పత్తి రైతులు తమ మొబైల్ ఫోన్‌లో నేరుగా ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని స్లాట్ బుకింగ్ చేసుకునే విధానం అమలైంది. రైతులు ఒకసారి స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత రాకపోతే మరోసారి బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇలా మూడు సార్లు స్లాట్ బుకింగ్ చేసుకున్న దిగుబడిని తీసుకురాకుంటే బ్లాక్ అవుతుంది.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్సై



వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ఇందల్వాయి, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై సందీప్ అన్నారు. మండలంలోని ఏకలవ్య పాఠశాలలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు మత్తు పదార్థాల నిర్మూలన అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, మేధాశక్తిని పెంపొందించుకునే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇది అంగన్‌వాడీ కేంద్రమేనా?



తడిహిప్పర్గా అంగన్‌వాడీ కేంద్రం

మద్నూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : అవును ముమ్మాటికి అంగన్ వాడీ కేంద్రమే! మండలంలోని ఆయా అంగన్ వాడి కేంద్రాలను ఆంధ్రజ్యోతి పరిశీలించగా మద్నూర్ మండలంలోని తడిహిప్పర్గా అంగన్‌వాడీ కేంద్రం రేకుల షెడ్డులోనే కొనసాగుతున్నట్లు కనిపించింది. ఉమ్మడి మద్నూర్ మండలంలో కొన్ని అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో గ్రామాల్లో రేకుల షెడ్లు, పశువుల పాకల్లోనే అద్దె చెల్లిస్తూ అంగనవాడి కేంద్రాలు నడిపిస్తున్నారు. వర్షాకాలంలో, వేసవికాలంలో రేకుల షెడ్లలో ఇబ్బందులు ఉన్నప్పటికీ చిన్నారులకు ఇబ్బందులు తప్పడం లేదు. తడి హిప్పర్గా అంగన్‌వాడీ కేంద్రం పశువుల పాకలాంటి రేకుల షెడ్డులోనే కొనసాగుతుంది. చుట్టుపక్కల పిచ్చి మొక్కలు పెరిగి ఉండటంతో చిన్నారులు కేంద్రానికి రావడానికి జంకుతున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నాఫెడ్ నిబంధనల మేరకు డబ్బులు తీసుకోవాలి



మద్నూర్‌లో చర్చలు జరుగుతున్న దృశ్యం

మద్నూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్ పర్సన్ సౌజన్య ఆధ్వర్యంలో రైతులకు హమాలీలకు మధ్య చర్చలు జరిగాయి. రైతులు పంట విక్రయించటానికి తీసుకొచ్చిన సమ యంలో హమాలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రైతులు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. పంట అమ్మకానికి తీసుకుని వచ్చినప్పుడు తూకం తర్వాత మాత్రం ఎక్కువగా తీసుకోవడం జరుగుతుందని, మార్కెట్ అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ ఇంచార్జి కార్యదర్శి ఎం. రాజ్ కుమార్ రైతులతో మాట్లాడుతూ మాత్ర తీసుకోవడం నిబంధనలకు విరుద్ధం అని ఒకవేళ తీసుకుంటే క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. నాఫెడ్ నిబంధనల ప్రకారం రైతుల వద్ద కొలత డబ్బులు తీసుకోవాలని సూచించారు. అలాగే దడవాయి నియమించే విధం గా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరిం చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్ వైజర్ రాంచందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరాస్ సాయిలు, రైతులు, హమాలీలు, అడత్ వ్యాపారులు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం కోసం రైతుల ఎదురుచూపు

» రైతుల్లో సర్వేపై అయోమయం

» నష్టపరిహారంపై పక్కా సమాచారం లేదని ఆందోళన

» సుమారు రెండు నెలలు గడిచిన స్పష్టత ఇవ్వని అధికారులు



తన పొలంలో ఇసుక మేటలను చూపుతున్న రైతు.

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఖరీఫ్ పంట సాగు చేసిన రైతులకు భారీ వర్షాలు, వరదలు తీవ్ర నష్టం కలిగించాయి. మండల పరిధిలోని తిమ్మాపూర్, లక్ష్మా పూర్, అడవి లింగాల, కొక్కొండ, తిమ్మారెడ్డి, కళ్యాణీ, లక్ష్మాపూర్,రత్నాపూర్, అన్నాసాగర్ గ్రామాల గుండా కళ్యాణీ వాగు పరివాహక ప్రాంతాలలో కొన్ని చోట్ల బోరు మోటార్లు, పైపులు నీటిలో కొట్టుకుపోయి 150 ఎకరాల పంట నష్టం వాటిల్లింది. మరికొన్ని చోట్ల సాగు చేసిన పంట పొలాల్లో ఇసుక మేటలు భారీగా వెలిసి పంటలను నాశనం చేశాయి. మండల అధికారులు నష్ట పరిహారంపై స్పష్టత ఇవ్వడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అప్పు చేసి పంట సాగు చేశా..

- కిష్టయ్య, రైతు, కొక్కొండ గ్రామం.



పంట సాగు చేయడానికి అప్పులు చేసి ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.25వేల వరకు పెట్టుబడి పెట్టాం. చేసిన రెక్కల కష్టం, పెట్టిన పెట్టు బడి అంతా గంగపాలైంది. ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం చెల్లిస్తే కొంతవరకు నాలాంటి రైతులకు మేలు జరుగుతుంది. అధికారులు సర్వేలు చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం ఇస్తామన్నా నష్టపరిహారం ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు. అధికారులు స్పష్టత ఇవ్వక పోవడంతో వస్తుందో రాదా అని ఆందోళన కలుగుతుంది. తొందరగా నష్టపరిహారం అందించాలి.

గౌరారం కారోబార్‌పై చర్యలు తీసుకోవాలి

ఇందల్వాయి, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): సొంత ఇల్లు ఉండి కూడా అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకున్న ఇంద ల్వాయి మండలం గౌరారం కారోబార్ కొండరవి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం గ్రామస్తులు హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎంపీడీఓ అనంతరావుకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. మినీ వాటర్ ట్యాంక్ పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టి స్లాబ్ పైన ఉన్న వరద నీరు వాటర్ ట్యాంక్‌లో పడి తాగు నీరు కలుషితం అవుతుందని అన్నారు. దీంతో వాటర్ ట్యాంక్ నుండి తాగడానికి నీరు తెచ్చుకున్న వారు రోగాల బారిన పడుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకున్న కారోబార్ రవి పై చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.

వచ్చేనెల 3,4 తేదీల్లో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు

సుభాష్‌నగర్, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల 2025-26 కు సంబంధించి డిగ్రి విద్యార్థులకు సెమిస్టర్ బ్యాక్‌లాగ్ , రెగ్యులర్ పరీక్షలను నవంబర్ మూడు నాలుగు తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. 3, 5వ రెగ్యులర్ సెమిస్టర్లు, 4 ,6వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులు ఈనెల చివరి వారంలో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు

రాష్ట్ర స్థాయి యోగా పోటీలో స్వర్ణ పతకం



స్వర్ణ పథకం సాధించిన విద్యార్థినికి అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కవిత

పిట్లం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో స్వర్ణం పథకం సాధిం చిన మహాత్మా గాంధీ జ్యోతి బాపూలే విద్యార్థిని కృపాలికి పాఠశాల ప్రిన్సిపాల్ కవిత తోటి విద్యార్థినులు అభినందించారు. శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ తెలంగాణ వారు హైదరాబాద్‌లో గత వారంలో నిర్వహిం చిన 4వ రాష్ట్రస్థాయి యోగ ఛాంపియన్షిప్ ఫలితాలలో పిట్లం ఎంజెపిటి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కృపాలి 12 సంవత్సరాల విభాగంలో స్వర్ణ పథకం సాధించిందని తెలిపారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్



విద్యార్థులతో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

ఇందల్వాయి, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో నూతన పీజీ అడ్మిషన్స్ జరుగుతున్న సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ అడ్మిషన్స్ కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అడ్మిషన్స్ పూర్తయ్యేంతవరకు పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. యూనివర్సిటీ అధికారులు ఏదైనా ఇబ్బందులు గురి చేస్తే తమ దృష్టికి తీసుకు రావాలని, ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు అక్షయ్, రాకేష్, గౌతం రాజ్, హుస్సేన్, భీమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి



జుక్కల్ గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీచేస్తున్న అధికారులు

జుక్కల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జుక్కల్ గ్రామ పంచాయతీ రికార్డులను డీఎల్పీవో ప్రసాద్ తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ జుక్కల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్‌ను ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో ఇంటి పన్నును వంద శాతం వసూలు చేయాలని ఆయ న అన్నారు. అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఇండ్ల నిర్మాణానికి ముగ్గు వేశారు. గ్రామ అభివృద్ధికి ప్రతీఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా మురికి కాలువ పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాము పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎల్డిసి రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం



బస్సులో ప్రయాణికులతో మాట్లాడుతున్న కండకండక్టర్

బాన్సువాడటౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణం చేయవచ్చని ఆర్టీసీ ఉద్యోగులు అవగాహన కల్పించారు. శుక్రవారం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు.

పండుగ వేళ వాహన కొనుగోళ్ల జోరు

(5వ పేజీ తరువాయి)

ఆర్టీఏ శాఖ ట్రెడిషనల్ రిజిస్ట్రేషన్ ఆదాయంతో పాటు వేలాల రూపంలోనూ లాభాలు చేకూర్చుకుంది. రాబోయే నెలల్లో ఈ డిమాండ్ మరో స్థాయికి వెళ్లే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

ట్రాఫిక్ కష్టాలు.. పోలీసుల హడావిడి

వాహనాలు పెరిగితే రోడ్లపై రద్దీ కూడా తప్పదు. ఇదే కామారెడ్డి పట్టణంలో ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. బస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా, పాత బస్టాండ్, సిరిసిల్లా రోడ్డు, విద్యానగర్‌కాలనీ, సుభాష్‌రోడ్డు, జేపీఎన్ రోడ్డులలో వాహనాల నిలిచిపోవడం పెరిగింది. ట్రాఫిక్ పోలీసులు ఉదయం, సాయంత్రం పీక్ అవర్‌లో చెమటోడ్చుతున్నారు. పార్కింగ్ స్థలాల కొరత ప్రజలకు ఇబ్బందులు పెంచుతోంది. హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకంపై పోలీసులు మరోసారి దృష్టి సారించారు. కొత్త వాహనం కొనుగోలు చేశాక రోడ్డు సేఫ్టీ దృష్టిలో ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. రోడ్ల విస్తరణతో పాటు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ మరింత బలపడితే సమస్య తగ్గవచ్చు. రాబోయే రోజుల్లో పట్టణాల్లో ట్రాఫిక్ ప్లాన్ మారే అవకాశాలు ఉన్నాయి.

ఈవీ బైక్‌లు కూడా జోరందుకున్నాయి

పెట్రోల్ ధరల భయం, పర్యావరణ అవగాహన కారణంగా ఎలక్ట్రిక్ వాహనాలు ప్రజాదరణ పొందుతున్నాయి. యువత ఈవీ బైక్‌లకే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. తెలంగాణలో ఇవీ విక్రయాలు వేగంగా పెరుగుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఛార్జింగ్ స్టేషన్ల కొరత ఉన్నా కూడా కొనుగోలుదారులు ముందడుగేస్తున్నారు. కామారెడ్డిలో కొన్ని ప్రైవేట్ ఛార్జింగ్ పాయింట్లు మాత్రమే ఉన్నాయి. ప్రభుత్వం మరిన్ని ఏర్పాటు చేస్తే ఈవీ వినియోగం రెట్టింపు అవుతుందని డీలర్లు అంటున్నారు. నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉండటం కూడా వీటికి ఓ ప్లస్ పాయింట్. రాబోయే కాలంలో ఈవీ వాహనాలే ప్రధాన భవిష్యత్తని నిపుణులు అభిప్రాయం. ఏడాది చివర ముగింపు పండుగలు ఇచ్చిన ఉత్సాహం వాహన మార్కెట్‌కి కొత్త జీవం పోసింది. అది ఆర్టీఏ శాఖకు రెవెన్యూగా మారింది. అయితే వాహనాలు పెరిగేకొద్దీ రోడ్ల భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పండుగలు మాత్రమే కాదు అభివృద్ధి వేగం కూడా రోడ్లపై పరుగులు తీస్తోంది!

కాలభైరవ స్వామి జన్మదిన ఉత్సవాలను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

రామారెడ్డి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రం - ఇసన్నపల్లి గ్రామాల మధ్య వెలసిన శ్రీ స్వామి జన్మదిన ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కలకుంట్ల మదన్ మోహన్ రావు పేర్కొన్నారు. శ్రీ కాలభైరవ స్వామి ఉత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యేకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి విభేదాలు లేకుండా విధులు సక్రమంగా నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని ఎమ్మెల్యే పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. ఆలయాల్లో ఎలాంటి రాజకీయాలు సృష్టించే విధంగా చూడరాదని కోరారు. కాలభైరవుని జన్మ దినోత్సవాలకు హాజరుకానున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాలభైరవ స్వామి ఆలయ ఈఓ బుర్ల ప్రభు రామచంద్రం గుప్తా, సీనియర్ పురోహితులు శ్రీనివాస్ శర్మ, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయ పరిసరాల మరమ్మతు పనులు



ప్రకాష్‌రెడ్డిని అభినందిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

భిక్కనూరు అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని పెద్ద మ్మ ఆలయ ప్రాంగణం గత ఆగష్టులో కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమై అధ్వానంగా తయారైంది. దింతో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు శుక్రవారం మరమత్తు పనులను చేపట్టాలరు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కౌసల్య దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జ్ఞానప్రకాష్‌రెడ్డి సహకారంతో ఆలయ ప్రాంగణం మరమత్తు పనులను రూ.50వేలతో చేయించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు దాతను సన్మానించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు సీసీ కెమెరాల అందజేత..

భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జ్ఞానప్రకాష్ రెడ్డి సీసీ కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ మేరకు జ్ఞానప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలి

● టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

కామారెడ్డిటౌన్,అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు,రిటైర్డ్ అయిన ఉద్యోగుల బిల్లులతో పాటు వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని తెలిపారు. ఉద్యోగుల అత్యంత అవసరమైన ఉద్యోగుల ఆరోగ్యకార్డులు మంజూరుచేసి ఉద్యోగులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని గుర్తుచేశారు. అంతేకాకుండా ఉద్యోగులకు రావాల్సిన పీఆర్‌సీ సత్వరమే 51శాతం ఫీట్‌మెంట్‌తో మంజూరుచేయాలని కోరారు. ఉద్యోగుల పాలిటిపెనుశాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి ఓపీఎస్‌ను అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజు, రాష్ట్రకార్యవర్గసభ్యుడు శివకుమార్, సహాధ్యక్షుడు చక్రధర్, కోశాధికారి దేవరాజు, ఉపాధ్యక్షులు శ్రవణ్, లక్ష్మన్, రాజ్యలక్ష్మీ,పోచయ్య,రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీలు రమణ, ఖదీర్, రాజారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే స్వచ్ఛ యాత్ర కార్యక్రమం

ఎల్లారెడ్డి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చడం కోసం నేడు ఉదయం ఏడు గంటలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, సిబ్బంది, కార్మికులు పార్టీ నాయకులతో కలిసి వివిధ వార్డులలో స్వచ్ఛ యాత్రకార్యక్రమం ద్వారా ప్రజలకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేల అవగాహన కల్పించనున్నట్లు శుక్రవారం క్యాంపు కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు పేర్కొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం

● చేతికి వచ్చిన పంటకు వరణుడితో నష్టం



లింగంపేటలో వర్షానికి తరడిసిన ధాన్యం

లింగంపేట, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శుక్రవారం కురిసిన అకాల వర్షంతో రైతుకు ఎంతో కష్టం వచ్చింది. చేతికి వచ్చిన పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించారు. కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. వర్షం నుంచి కాపాడుకునేందుకు రైతులు ఎంతో శ్రమపడ్డారు. పంట పొలాల్లో కోతకు వచ్చిన పంటలను కోయడానికి సైతం రైతులు నానా తిప్పలు పడుతున్నారు. భారి వర్షాల కారణంగా పంట పొలాల్లో నేల బురదమయంగా ఉండడంతో పంటలను కోసేందుకు చైన్ యంత్రాలను ఉపయోగించల్సి వస్తుందని వాటికి గంటకు రూ.3వేలు చెల్లిస్తున్నామని ఒక గంటలో కోయల్సిన పొలం రెండు గంటలు పడుతుందని దీంతో ఖర్చులు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఏడు ఖరీఫ్ ఆరంభం నుంచి భారి వర్షాలతో ఇబ్బందులు పడుతున్నామని చెరువులు, కుంటలు తెగిపోయి పంటలు కొట్టుకుపోయాయని వారు తమ బాధను వ్యక్తం చేశారు. మిగిలిన పంటలను చేతికి వచ్చిన సమయంలో వరణుడు మరింత నష్టానికి గురిచేస్తున్నాడని రైతులు ఆవేధన చెందుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

బీర్కూర్‌లో తడిసిన వరి ధాన్యం



బీర్కూర్ మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం

బీర్కూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలంలో శుక్ర వారం సాయంత్ర కురి సిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్ద యింది. మండలంలో ఆయా గ్రామాల్లో సాయంత్రం వర్షం కురిసింది. అయితే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో, మార్కెట్ యార్డులో, పొలాల్లో, రోడ్లపై రైతులు ఆరబోసుకున్న వరి ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. దీంతో పాటు వరదల ధాటికి ధాన్యం కొట్టుకుపోయింది. దీం తో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగ వంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని రైతులు తిరిగి ఆరబెట్టుకున్నారు.

తూకం చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపాలి: డీసీవో



లింగంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీసీవో

లింగంపేట, అక్టోబర్ 24 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డీసీఓ రాంమోహన్ తనిఖీ చేశారు. కేంద్రం వద్ద తూకం చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు రైస్‌మిల్లులకు తరలించాలని ఆయన కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన వారిని ఆదేశించారు. ధాన్యం పూర్తిగా ఆరబెట్టి మాయిశ్చర్ వచ్చిన తరువాతనే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలని రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2389చెల్లించబడుతుందని తూకం చేసిన వారం రోజులలోపు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవెందర్‌రెడ్డి, మానిటరింగ్ అధికారి రాధిక, సీఈవో పెంటయ్య, సెంటర్ ఇంచార్జీ పురుషోత్తమ్‌లతో పాటు రైతులు ఉన్నారు.

దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దు



పద్మాజీవాడిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ గంగాధర్

సదాశివనగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని సింగిల్ విండో చైర్మన్ గంగాధర్ అన్నారు. శుక్రవారం పద్మాజీవాడి సహకార సంఘం వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మొక్కజొన్న ప్రభుత్వ మద్దతు ధర రూ.2400 ఉన్నందున రైతులు మొక్కజొన్నను బాగా ఆరబెట్టి, శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసు కువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. వెంటనే పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు బుక్కు జిరాక్స్ తీసుకువచ్చి కొపుగోలు కేంద్రం లో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్యా నాయక్, సీఈవో దేవేందర్ రావు, ఏఈవోలు శ్రీలక్ష్మీ, ప్రణీత, సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

విండో డైరెక్టర్‌కు పరామర్శ



విండో డైరెక్టర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

భిక్కనూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు విండో డైరె క్టర్ నర్సిం లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గురువారం నర్సింలును తన నివాసంలో పరా మర్శించి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతీఒక్కరు జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తునికి వేణు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయిరెడ్డి, నాయకులు సరస్వతి ప్రభాకర్, బస్వయ్య, బాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

కులసంఘాల నిర్మాణాలకు ఇంజనీర్ ప్లాన్ అందజేత



కుల సంఘాల సభ్యులకు ప్లాన్‌ను అందిస్తున్న అసెంబ్లీ కన్వీనర్

దోమకొండ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలంలోని కుర్మసంఘం-1 ఫంక్షన్‌హాల్ షెడ్డునిర్మాణానికి, బీబీపేట మండలంలోని మందాపూర్ గ్రామంలో రెడ్డిసంఘం-1 ఫంక్షన్‌హాల్ షెడ్డు నిర్మాణానికి ఇంజనీర్ ప్లాన్‌ను ఆయాసంఘాల నాయకులకు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటలక్ష్మారెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తన సొంత నిధులతో నిర్మాణం చేపడుతున్న భవనాలకు సంబంధించిన ఇంజనీర్‌ప్లాన్ అందించామని తెలిపారు. ప్రతి కులసంఘ అభివృద్ధి ఎమ్మెల్యే కృషిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల నాయకులు ప్రవీణ్, నక్కరవీందర్, అంబ్రీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాలతో కూడిన పదార్థాలను అందించాలి

దోమకొండ,అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలంలోని బీబీపేట రోడ్డులో ఎస్‌హెచ్‌జీ సంఘ సభ్యురాలు టీస్నాక్స్, మీల్స్ దుకాణాన్ని శుక్రవారం డీఆర్‌డీవో పీడీ సురేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోషకాలతో కూడిన పదార్థాలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సాయిలు, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



ఆలయ ఆవరణలో యజ్ఞం చేస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని - చింతల పోచమ్మ ప్రతిష్ఠాపన ఆలయ మహోత్సవ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఉదయం వేద పండితుల ఆధ్వర్యంలో హోమం, గోపూజ, గణపతి పూజ నిర్వహించారు. అనంతరం ఉత్సవాలలో భాగంగా రేణుక ఎల్లమ్మ, జమదగ్ని, చింతల పోచమ్మ ఆలయంలో ప్రతిష్ఠించనున్న విగ్రహాలను పురవీధుల మీదుగా ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకల పేర్కొన్నారు. కార్యక్రమానికి గౌడ కులస్తులు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారని వారు తెలిపారు.

అధ్వానంగా సర్వీసు రోడ్డు



పద్మాజీవాడి చౌరస్తాలో బస్టాండ్ లేక రోడ్డుపై నిలబడ్డ ప్రయాణికులు



బ్రిడ్జి వద్ద సర్వీస్ రోడ్డులో పైప్‌లైన్ లీకేజీ

● నీటి గుంతలు ఏర్పడినా పట్టించుకోని వైనం
● బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయి సంవత్సరం గడుస్తున్నా వృథాగానే..
● బస్టాండ్ లేక ప్రయాణికులకు ఇబ్బందులు

సదాశివనగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని పద్మాజీవాడి చౌరస్తాలో సర్వీసు రోడ్డు అధ్వానంగా మారి కంపుకొడుతోంది. రోడ్డుపైనే మురికినీరు నిలవడం, ప్రయాణికులకు బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చౌరస్తా సమస్యల వలయంలో ఉన్నా జాతీయ రహదారి అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై బ్రిడ్జి పూర్తి అయి సంవత్సరం గడుస్తున్న సర్వీసు రోడ్డులో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ఎండకు, వానకు ఇబ్బందులు ఎదుర్కొంటు బస్సుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. బ్రిడ్జి ప్రాంతంలో మిషన్ భగీరథ పైప్‌లైన్లు సర్వీస్ రోడ్డులో లీకేజీలు ఏర్పడి పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా రహదారి అధికారులు గుంతలను సరిచేయకపోవడం బాధకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పద్మాజీవాడి నుంచి బ్రిడ్జి కింద నుంచి బాన్సువాడకు వెళ్లడానికి డివైడర్ అడ్డంగా ఉన్నా దానిని తొలగించకపోవడంతో వాహనదారులు యూటర్న్ చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలిసి కూడా జాతీయ రహదారి అధికారులు పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని గ్రామస్థులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జాతీయరహదారి అధికారులు స్పందించి ప్రయాణికులకు బస్ షెల్టర్ నిర్మించి నీటి లీకేజీలు సరిచేసి ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని, బాన్సువాడ రోడ్డులో బ్రిడ్జి సమీపంలో ఉన్న డివైడర్‌ను కొంచెం తొలగించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

ఇక భూముల కొలత పక్కా

(5వ పేజీ తరువాయి)

తెలుస్తోంది. మొదటి విడతలో 134 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 83 మంది లైసెన్స్ సర్వేయర్‌లుగా అర్హత సాధించారు. రెండో విడతలోనూ 102 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి త్వరలోనే శిక్షణ ఇచ్చి రాత పరీక్ష ద్వారా ఎంపిక చేయనున్నట్లు సంబంధిత శాఖాధికారు లు చెబుతున్నారు.

భూ కొలతలకు తీరనున్న సమస్య

లైసెన్స్ సర్వేయర్‌ల నియామకంతో జిల్లాల్లో భూ కొలతలకు సమస్య తీరే అవకాశం ఉంది. నిత్యం గ్రామాల్లో భూమికి సంబంధించిన వివాదాలు తలెత్తుతుంటాయి. భూముల ధరలు విపరీతంగా పెరగడంతో హద్దుల వివాదాలు పెరిగాయి. హద్దుల విష యంలో పరస్పర దాడులు, హత్యల వరకు వెళ్తున్న ఘటనలు ఉన్నాయి. భూమి కొలతలు నిర్ధారిం చుకుని వివాదాలు పరిష్కరించుకోవాలని భావించినా సర్వేయర్ల కొరతతో ఆలస్యం అవుతున్నాయి. భూమి కొలతలకు సంబ ంధించి మీసేవ ద్వారా చేసుకున్న దరఖాస్తులు వందల్లో ఉండగా సర్వేయర్‌లు లేని కారణంగా ఇబ్బందులు తలెత్తుతు న్నాయి. ప్రస్తుతం లైసెన్స్ సర్వేయర్ల రాకతో సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంది.

మద్యం దరఖాస్తులతోనే రూ.45.06 కోట్ల ఆదాయం

(5వ పేజీ తరువాయి)

దరఖాస్తులు వచ్చాయి. అయితే ఈ సారి తాడ్వాయి వైన్స్‌కు అత్యధికంగా 59 దరఖాస్తులు వచ్చాయి. తర్వాత రాజంపేట వైన్స్‌కు 58 దరఖాస్తులు వచ్చాయి. అతి తక్కువగా నస్రూల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలోని వైన్స్‌కు 15, జుక్కల్ మండల కేంద్రంలోని వైన్స్‌కు 16 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

డీజీపీకి వివాహ ఆహ్వానపత్రిక అందజేత



వివాహ ఆహ్వాన పత్రికను అందిస్తున్న సుభాష్‌రెడ్డి

దోమకొండ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డిని కలిసి వివాహ ఆహ్వానపత్రికను అందించారు.తన కుమారుడు నిహంత్‌రెడ్డి పెళ్లికి వచ్చి నూతన వధువరులను ఆశీర్వదించాలని కోరారు.

గో రక్షకుడిపై దాడి అమానుషం

కామారెడ్డిటౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గోరక్షకుడు ప్రశాంత్‌సింగ్‌పై ఇబ్రహిం అనే వ్యక్తి కాల్పులు జరపడం అమానుషమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నిత్యానందం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. తుపాకీతో దాడిచేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వీరికి బీజేపీ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, నరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మోటురి శ్రీకాంత్, వీహెచ్‌పీ నాయకులు పాపారావు, శ్రీకాంత్‌రావు, అశోక్ పాల్గొన్నారు.

సంఘాల బలోపేతానికి కృషిచేయాలి

భిక్కనూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామ సంఘాల బలోపేతానికి కృషిచేయాలని భిక్కనూరు ఏపీఎం సాయిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు రాజమణి అధ్యక్షతన మండ సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతనెల సమావేశం, ఆర్థిక లావాదేవిలు, నూతన ఎస్‌హెచ్‌జీల ఏర్పాటు, వృద్ధుల, దివ్యాంగుల, కిషోర బాలికల సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ, ఆరోగ్యం పోషణ, ఇందిరమ్మ ఇండ్లకు రుణం, మహిళా శక్తి కార్యక్రమాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ మేరకు ఏపీఎం మాట్లాడుతూ గ్రామాల్లో నూతన వృద్ధుల, దివ్యాంగుల, కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- కె- ర్యాంప్
ప్రియ 35- కాంతార
దర్శన్- బిసన్ కలమందన్

బాన్సువాడ

మహేశ్వరి — డ్యూడ్
వెంకటేశ్వర — కె- ర్యాంప్

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.140	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230